epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 69 | గురువారం | 11.07.2024



# ఒకే ఒక్కడు పల్లా

- ఉమ్మడి జిల్లాలో ఏకైక బీఆర్ఎస్ ఎమ్మెల్యే
- కేసీఆర్‌కు నమ్మిన బంటుగా పేరు
- ఒక్కడిగా వచ్చిన సైన్యంగా మారిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల ముందు జనగామలో ఈ పేరు వింటేనే సొంత పార్టీ బీఆర్ఎస్ లీడర్లే అగ్గి మీద గుగ్గిలం అయ్యే వారు.. అలాంటి నేత ఇప్పుడు ఒక్క జనగామకే కాదు ఉమ్మడి వరంగల్ జిల్లాకే ఒకే ఒక్కడిగా పెద్ద దిక్కుకుగా మారాడు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నమ్మిన బంటుగా ఉంటూ.. పార్టీలో ప్రతీకూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకుని ఉమ్మడి వరంగల్‌లో బీఆర్ఎస్‌ను ఒంటి చేతితో ముందుకు తీసుకెళ్తున్న నేతగా పల్లాకు మంచి పేరు ఉంది.**

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** పల్లా రాజేశ్వర్‌రెడ్డి సొంతూరు ఉమ్మడి వరంగల్‌లో జిల్లాలోని ధర్మసాగర్ మండలం షోడశపల్లి గ్రామం. జిల్లా విభజన తర్వాత హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో షోడశపల్లి కలిసిపోయింది. పల్లా ప్రాథమిక విద్య అంతా ధర్మసాగర్ మండలం మల్లికుదురులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. తర్వాత ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌లో పీహెచ్‌డీ పట్టా పొందారు. 2014లో టీఆర్ఎస్‌లో చేరి నల్గొండ ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2015లో నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్సీ ఎన్నికయ్యాడు. 2017లో టీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2016 నుంచి 2019 వరకు ప్రభుత్వ విప్ గా, 2018లో పీఏసీ సభ్యుడిగా పనిచేశారు. 2019లో రైతు సమన్వయ కమిటీ చైర్మన్ గా భాద్యతలు చేపట్టారు. 2021 మార్చిలో జరిగిన నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్సీగా గెలుపొందాడు. సీఎం కేసీఆర్‌కు సన్నిహితుడిగా పేరున్న ఆయన ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ అభ్యర్థిగా బరిలోకి దిగారు. జనగామకు ఆయన వలస వచ్చిన నేతగా ప్రతిపక్షాలు ఆరోపణలు చేసినా పల్లా గట్టి



సమాధానం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

### ఆశలు గల్లంతు...

మాజీ సీఎం కేసీఆర్ఎస్‌కు సన్నిహితుడుగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోజకవర్గంలో బరిలో దిగిన వేళ ఎన్నో ఊహాగానాలు వినిపించాయి. పల్లా గెలిస్తే మంత్రి అయి సెక్రటియేట్ లో కీలకంగా ఉంటాడని.. జనగామను పట్టించుకోడని ప్రచారం జరిగింది. కానీ ఆ ప్రచారాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి. జనగామలో పల్లా ఎమ్మెల్యేగా గెలిచినా రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రాక పోవడంతో ఆ ఊహాగానాలన్నీ గాలిలో కలిసిపోయాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయన ప్రతిపక్షానికి పరితం కావాల్సి వచ్చింది. ఇక ఆయనతో పాటు ఉమ్మడి జిల్లాలో స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి గెలిచిన మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో చేరడంతో పల్లా ఒకే ఒక్కడిగా మిగిపోయారు. ఉమ్మడి వరంగల్‌కు ఆయన పెద్ద దిక్కుగా మారి అన్నీ చూసుకుంటున్నారు. మొట్టమొదటి సారి అసెంబ్లీ సమావేశాల్లో ప్రసంగిచిన ఆయన గత ప్రభుత్వం చేపట్టి పనులను చెబుతూనే ప్రస్తుతం పాలకుల తీరును ఎండగట్టారు. ఆయన ప్రసంగం అప్పట్లో అందరినీ ఆకట్టుకుంది.

### 'నీలిమా'తో ప్రజా సేవ...

విద్యావేత్త అయిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నా అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారు. ఘట్కేసర్‌లో తన సొంత ఆసుపత్రి నీలిమా హాస్పిటల్‌లో జనగామ ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అక్కడ జనగామ నుంచి ఎవరు వెళ్లినా ఆధార్ కార్డు చూపిస్తే ఫ్రీగా ట్రీట్‌మెంట్ చేస్తున్నారు. పల్లా గెలిచిన నాటి నుంచి ఇప్పటి వరకు వేలాది మందికి ఉచిత వైద్యం అందించారు. దీనిని వినియోగించుకున్న జనగామ ప్రజలు పల్లా చల్లగా ఉండాలంటూ పుట్టిన రోజు సందర్భంగా ఆయనను దీవిస్తున్నారు.



## బాధ్యతలు స్వీకరించిన జంగా రాఘవరెడ్డి

3

- అభినందించిన మంత్రులు



## నాణ్యమైన భోజనం అందించాలి

2

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## ఇండియా ఫైల్స్ ఆడియో ఆవిష్కరణ

4

- హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి